# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.14-06-2018.**

## నాగ వైష్ణవి హత్య కేసులో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన నాగ వైష్ణవి హత్య సంచలనం సృష్టించిది. ఈ సంచలనాత్మక కేసులో ఈ రోజు నిందితులైన 1) గుంటూరుకు చెందిన మొర్ల శ్రీనివాసరావు(47), 2) గుంటూరుకు చెందిన వెంపరాల జగదీష్(35), 3) విజయవాడ, అరండల్ పేటకు చెందిన పంది వెంకటరావు అలియాస్ క్రిష్ణ (54)లకు ఈ రోజు అనగా ది.14.06.2018న మహిళా సెషన్స్ కోర్టు నిందితులకు జీవత ఖైదు మరియు ఒక్కోరికి విడి విడిగా మొత్తం రూ.13,000 జరిమానా విధించడం జరిగింది.

విజయవాడలో సంచలనం కలిగించిన నాగ వైష్ణవి కేసును విజయవాడ పోలీసులు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి ఈ కేసును చేధించడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే..విజయవాడ, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేసన్ పరిధిలో ది.30.10.2010 తేది ఉదయం 8 గంటలకు తన అన్న అయిన సాయి తేజేష్ గౌడ్ ఇద్దరు కలసి వారికి ఉన్నటువంటి కారు ఎపి03ఆర్2223 టవేరా కారులో డ్రైవర్ యర్రబోతు లక్షమణరావు కారును నడపుతుండగా ఎస్.ఎస్.యమ్ స్కూలుకు వెళ్ళుతుండగా మార్గం మధ్యలోప బి.ఆర్.టి.ఎస్ రోడ్డు, రైల్వే కాలనీ, సాయిబాబు గుడి సమీపముకు రాగా 1) గుంటూరుకు చెందిన మొర్ల శ్రీనివాసరావు(47), 2) గుంటూరుకు చెందిన వెంపరాల జగధీష్(35)లు రాళ్ళతో కారుపై దాడిచేసి కారు అద్దాలను పగలకొట్టగా కారు డ్రైవర్ లక్ష్మణరావు కారు ఆపి దిగి చూడగా మొర్ల శ్రీనివాసరావు, వెంపరాల జగదీష్‌లు ముందుగా వారు వేసుకున్న పథకం ప్రకారం వారితో తెచ్చుకున్న కత్తులతో లక్ష్మణరావుపై కత్తులతో దాడిచేసి హతమార్చి, అది చూచిన సాయి తేజష్ గౌడ్ కారు దిగగా, వెంటనే మొర్ల శ్రీనివాసరావు, వెంపరాల జగధీష్‌లు నాగ వైష్ణవి కారును అదే కారులో కిడ్నాప్ చేసి తీసుకుని వెళ్ళిపోవడం జరిగింది. కారు నుండి దిగిన అసంగటన చూసి పారిపోయిన సాయి తేజేష్ గౌడ్ వెటనే తన ఫోన్ ద్వారా తన తల్లికి జరిగిన సంఘటన గురించి సమాచారం ఇవ్వగా మొర్ల శ్రీనివాసరావు, వెంపరాల జగదీష్‌లు ఎపి.03ఆర్2223 టవేరా కారును రోకళ్ళ పాలెం, సాంబమూర్తి రోడ్డు, కొత్త వంతెన మీదుగా సీతారామపురం జంక్షన్, పుష్పాహోటల్, స్టేడియం రోడ్డు, బందరు రోడ్డు, పసువుల హాస్పటల్ వంతెన, వారధి, తాడేపల్లి, సీతానగరం తీసుకుని వెళ్ళి మొర్ల శ్రీనివాసరావు, వెంపరాల జగధీష్‌లు వారు ముందుగా పథకం ప్రకారం ఉంచిన మొర్ల శ్రీనివాసరావు తన కారు ఎపి03ఎడి7007 టాటా సఫారీ నెంబర్ ప్లేట్ మీద ఫేక్ నెంబర్ ఎపి16ఎ3937 నెంబరు అంటించి నాగ వైష్ణవి తన సొంత కారులోంచి దించి ఫేక్ నెంబర్ కలిగిన కారులో వైష్ణవిని ఎక్కించుకుని, సీతానగరం వద్ద ఎపి.03ఆర్2223 నెంబరు గల కారును వదిలివేసి నాగ వైష్ణవిని కారులో ప్రయాణిస్తున్న సమయంలో ఆమెను చంపి వేసి, గుంటూరు, ఆటోనగర్‌లో, మసీద్ రోడ్డులో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో మొర్ల శ్రీనివాసరావు స్టోరు రూముగా వాడుకుంటున్న ప్లాట్.నెం.190లో నాగ వైష్ణవి శవాన్ని ప్లాస్టిక్ డ్రమ్ములో ఉంచి అదే రోజు రాత్రి 11 గంటల సమయంలో ప్లాస్టిక్ డ్రమ్ములో ఉంచిన నాగ వైష్ణవిని మొర్ల శ్రీనివాసరావుకు సంబందించిన గుంటూరు, ఆటోనగర్‌లో గల శారదా ఇండస్ట్రీస్, ప్లాట్ నెంబర్:405-406కు తీసుకుని వెళ్ళి డ్రమ్ముతో సహా నాగ వైష్ణవిని కూడా ఎలక్ట్రికల్ ఫర్నీష్‌లో ఉంచి స్విచ్ ఆన్ చేసి, ఫర్నీష్‌పై మూత ఉంచడం జరిగింది. ఈ సంఘటన అంతటిని ఆ ఇండస్ట్రీ వాచ్‌మెన్ చూడటం జరిగింది. ఈ సంఘటనపై నాగ వైష్ణవి మేన మామ అయిన మోదుకూరి సాయి ప్రసాద్ సాయంత్రం 4 గంటలకు ఎపి.03ఆర్2223 నెంబరు గల టవేర కారు సీతానగరంలో ఉన్నట్లుగా సమాచారంతో సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ క్రమంలో మోదుకూరి సాయి ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తుచేశారు.

దర్యాప్తులో భాగంగా విజయవాడ పోలీసు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించగా నిందితులు గుంటూరులోని శారదా ఇండస్ట్రీస్ అడ్రస్ రాగా, సదరు ఇండస్ట్రీస్ గురించి పలగాని సుధాకర రావును అడగగా అది ఈ కేసులోని మొదటి ముద్దాయి అయిన మొర్ల శ్రీనివాసరావుది అని చెప్పగా అప్పుడు దర్యాప్తులో భాగంగా ఇన్స్పెక్టర్ గారు వెంటనే పెద్ద కాకాని ఎస్.ఐ గారికి శారదా ఇండస్ట్రీస్ గురించి విచారించమని చెప్పగా కాకాని ఎస్.ఐ గారు సదరు శారదా ఇండస్ట్రీస్‌కు వెళ్ళి పరిశీలించగా ఇండస్ట్రీస్‌లో ఎలక్ట్రికల్ పర్నేస్‌ను తెరచి చూడగా దానిలో చిన్న పిల్లకు సంబదించిన అస్తి పంజరం ఆకారంలో (బూడిద) కనిపించినట్లు సత్యన్నారాయణపురం ఇన్స్పెక్టర్ గారికి తెలియ పరచగా, అంతట ఇన్స్పెక్టర్ గారు తన సిబ్బందితో శారదా ఇండస్ట్రీస్‌కు వెళ్ళి పరిశీలించి ది.02.02.2010వ తేదిన అస్తి పంజరం (బూడిద)కు సెవపంచనామా నిర్వహించి అక్కడ నాగ వైష్ణవికి సంబందిచిన డైమెండ్ కలిగిన చెవి దిద్దులు స్వాదీన పరచుకుని తరువాత సాక్షులను విచారించిన దానిని బట్టి మొర్ల శ్రీనివాసరావు, వెంపరాల జగధీష్‌లను ది.04.02.2010వ తేదిన అరెస్ట్ చేయగా వారిద్దరు ఇచ్చిన ఒప్పుదల ఆదారంగా ఈ కేసులో అసలు సూత్రదారుడైన పంది వెంకటరావు కట్రచేసి నట్లుగా వెల్లడి కావడంతో సదరు పంది వెంకట రావును కూడా అదే రోజు అరెస్ట్ చేయగా తాను ఇచ్చిన ఒప్పుదన ఆదారంగా తన అక్క అయిన పలగాని వెంకటేశ్వరమ్మను నాగ వైష్ణవి తండ్రి నిర్లక్ష్య చేస్తున్నాడని ఆస్తులన్నీ కూడా నాగ వైష్ణవి పేరును పెడుతున్నాడని మరియు తనను అవమానించి కొట్టినందు పంది వెంకట రావు దానిని మనసులో పెట్టుకుని పథకం ప్రకారం మొర్ల శ్రీనివాసరావుతొ కలసి నాగ వైష్ణవిని చంపాలనే ఉద్దేశ్యంతో కుట్రపన్ని నాగ వైష్ణవిని చంపితే రూ.50 లక్షలు ఇస్తానని ఒప్పందం చేసుకుని అడ్వాన్స్‌గా మొర్ల శ్రీనివాసరావుకు పంది వెంకట రావు లక్ష రూపాయిలు ఇచ్చి పథకం ప్రకారం నాగ వైష్ణవిని హతమార్చడం జరిగింది. ఈ కేసులో సత్యన్నారాయణపురం ఇన్స్పెక్టర్ శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు దర్యాప్తు చేయగా సెంట్రల్ జోన్ ఏ.సి.పి శ్రీ ఆవుల సుబ్బారావు గారు చార్జిషీటు దాకలు చేయడం జరిగింది.

ఈ కేసులో దర్యాప్తులో భాగంగా నిందితులైన 1) గుంటూరుకు చెందిన మొర్ల శ్రీనివాసరావు(47), 2) గుంటూరుకు చెందిన వెంపరాల జగధీష్(35), 3) విజయవాడ, అరండల్ పేటకు చెందిన పంది వెంకటరావు అలియాస్ కృష్ణ (54)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా శ్రీ సోమసాని బ్రహ్మానంద రెడ్డి, సి.యమ్.ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 80 మంది సాక్షులను విచారించి ముద్దాయిలపై నేరం ఋజువైనందున, మహిళా సెషన్స్ కోర్టు జడ్జి శ్రీ మజ్జి బబిత గారు, ఈ రోజు అనగా ది.14.06.2018న నిందితునకు జీవిద ఖైదు మరియు ఒక్కోరికి విడి విడిగా మొత్తం రూ.13,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---